## కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్

HO: AKKAYYAPALEM, VISAKHAPTNAM

BRANCH: KANOOR

# కానూరులో కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు 34వ శాఖ ప్రారంభం

**ఫోటో: కానూరు శాఖను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్**

**కానూరు, మే 22:**

విశాఖపట్నంలోని అక్కయ్యపాలెం ప్రధాన కార్యాలయంగా 1999 లో ఏర్పాటు చేయబడిన కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ ఖాతాదారుల ఆదరాభిమానాలతో, శ్రేయోభిలాషులతో అభివృద్ధి చెందుతూ రాష్ట్రంలో వివిధ జిల్లాలో విస్తరించి అందరి మన్నలను పొందుతుంది. ఇప్పుడు కృష్ణాజిల్లా పెరుమలూరు మండలంలో కానూరు ప్రాంతంలో ఖాతాదారులకు సేవలందించేందుకు గాను బ్యాంకు తమ 34వ శాఖను గురువారం ప్రారంభమైంది. పెనుమలూరు నియోజకవర్గం శాసనసభ్యులు బోడే ప్రసాద్ , స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌లు ముఖ్యఅతిధిగా పాల్గొని నూతన శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ సహకార బ్యాంకుల ముఖ్య ఉద్దేశ్యం అన్ని రంగాల వారికి సహకారం అందించడమని, అదే విధంగా తమ ప్రాంతంలో ఏర్పాటు చేసిన బ్యాంకు నూతన శాఖ ద్వారా చిన్న, మద్య తరహా ప్రజలతో పాటు ఉన్నత వర్గాల వారికి కూడా తగిన ప్రోత్సాహాన్ని కల్పించాలని బ్యాంకు యాజమాన్యాన్ని కోరారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ లిమిటెడ్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ అన్ని రంగాల ఖాతాదారులకు అనువైన సమయంలో బ్యాంకు సేవలను అందిస్తూ, వారి మన్ననలను పొందుతూ బ్యాంకు అభివృద్ధి చెందడం సంతోషకరమన్నారు. విశిష్ట అతిధి నాగార్జున హాస్పటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కొడాలి జగన్‌మోహనరావు, ఆత్మీయ అతిధి డయాబెటాలిస్ట్ డాక్టర్ వల్లభనేని వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివృద్ధికి సహకార బ్యాంకుల సహకారం ఎంతగానో అవసరమన్నారు. బ్యాంకు ఛైర్మన్ కొమ్మారెడ్డి రాంబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ పట్టణ సహకార బ్యాంకులలో ఒకటిగా ఉన్న తమ బ్యాంకు మల్టీ-స్టేట్ హోదాను సాధించే దిశగా ముందుకు సాగుతున్నామని, అదే సమయంలో స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుగా మారాలనే లక్ష్యంతో ఉన్నామన్నారు. అంతేకాకుండా బహుళ-రాష్ట్ర హోదాను పొందడం, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుగా మార్చడం వంటి తీర్మానాలను బ్యాంకు నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశంలో సమర్పించారని, వాటాదారులచే ఏకగ్రీవంగా ఆమోదించడం కూడా జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తమ అడుగుజాడలను విస్తరించడానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు. రెండు రాష్ట్రాల నుంచి ఎన్ఓసీలను పొందిన తర్వాత తమ ధరఖాస్తును రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాకు సమర్పిస్తామని చెప్పారు. ప్రస్తుతం తమ బ్యాంకు రూ.1020 డిపాజిట్లతోనూ, రూ.680 కోట్లు రుణాల మంజూరుతోనూ రూ.1700 కోట్లు వ్యాపారాన్ని సాగిస్తుందని చెప్పారు. ఖాతాదారుల సహాయ, సహకారాలు కూడా ఇదే విధంగా కొనసాగితే ఊహించిన లక్ష్యాలను చేరువలోనే చేరుకోగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికి ఈ నూతన శాఖతో కలిపి 9 జిల్లాలో 34 శాఖలను ప్రారంభించామని, రానున్న నెలలలో మరో 5 శాఖలను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ముఖ్యకార్యనిర్వాహణాధికారి కె.శ్యామ్‌కిషోర్, విజయవాడ రీజనల్ మేనేజరు జాస్తి మురళి, కానూరు శాఖ మేనేజరు పి.నెహ్రూజీ తదితరులు పాల్గొన్నారు.

**కె.శ్యామ్‌కిషోర్**

**ముఖ్యకార్యనిర్వాహణాధికారి**